# కరీంనగర్ సూర్య

www.suryaa.com

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

సోమవారం 11 మార్చి 2024 | 10పేజీలు




## చిన్న పొరపాటుతో అధికారం కోల్పోయాం

- గంభీరావుపేట మండల కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

సూర్య రాజన్న సిరిసిల్ల



(వివరాలు 2లో)






# పేదల సొంతింటి కల నెరవేరేనా..?

- ఇందిరమ్మ ఇళ్లకు నేడే శ్రీకారం
- లబ్ధిదారుల ఎంపికకు రేషన్ కార్డే ప్రామాణికం
- నాలుగు దశల్లో బిల్లుల చెల్లింపులు
- జిల్లాకు పదివేల ఇల్లు మంజూరు

సూర్య కాల్వ శ్రీరాంపూర్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదల కలలు నిజం చేస్తామని వాగ్దానం చేసిన మాట ప్రకారం నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల నెరవేరే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందిరమ్మ పథకం కింద తొలి దశలో సొంత స్థలం ఉన్నవారు ఇంటిని నిర్మించుకోవడానికి రూ 5 లక్షల చొప్పున మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈనెల 11న సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించనున్నారు. అందుకు రూపొందించిన మార్గదర్శకాలను లబ్ధిదారుల ఎంపికలో కలెక్టర్లకు కీలక బాధ్యతలు అప్పగించారు. రేషన్ కార్డు కలిగి ఉన్న వారికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నది. రేషన్ కార్డులు లేని (మిగతా 2లో)

## పేదవాడి ఫ్రిడ్జ్ లకు "భలే గిరాకీ"

### - పట్టణాల్లో వెలిసిన రంజన్ల దుకాణాలు

సూర్య, హుజురాబాద్



గత కొంతకాలంగా పగటి ఉష్ణోగ్రత నానాటికి పెరిగిపోతుండడంతో పేద వారికి ఫ్రిడ్జిలుగా భావించే రంజన్లకు భలే గిరాకీ పెరిగింది. ఎండలు మండి పోతుండడంతో ప్రతి ఒక్కరూ దాహం తీర్చుకోవడానికి చల్లటి నీరు తాగాలని అనుకుంటారు. అందరికీ ఫ్రిడ్జిలు కొనుగోలు శక్తి ఉండకపోవడంతో మధ్యతరగతివారు వేసవి కాలంలో తమ దాహార్తిని తీర్చుకోవడం కోసం చల్లటి నీళ్లు తాగడానికి రంజన్లను కొనుగోలు చేయడానికి ఇష్టపడతారు. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండుతుండడంతో ప్రజలు రంజన్ల కొనుగోలుకై ఆసక్తి చూపుతున్నారు. దీంతో మార్కెట్ లో రోడ్డు పక్కన రంజన్ల దుకాణాలు వెలిశాయి. వీటిలో ఆదిలాబాద్‌లో తయారయ్యే రంజన్లకు బాగా డిమాండ్ ఉంటుంది. అక్కడ తయారయ్యే మట్టి ప్రత్యేకత ఉంటుంది కాబట్టి ఇతర ప్రాంతాల చేసిన వాటికంటే అదిలాబాద్‌లో చేసిన రంజన్‌లు అంటేనే ప్రజలు ఎక్కువగా ఇష్టపడతారు. ప్రస్తుతం 250 నుండి 300 వరకు వాటి ధర పలుకుతుంది. దీనిలో కొన్ని రంజన్ లకు నల్లాలు కూడా అమర్చుతుండగా ప్రజలు కూడా నల్లాలు అమర్చిన రంజన్లను కొనుగోలు చేయడానికి ఇష్టపడుతున్నారు. దీంతో పేదవాడి (ఫ్రిడ్జ్) రంజన్లకు భలే గిరాకీ పెరిగింది.

## మీకు మరో నాలుగు రోజులే గడువు

- ఆరు గ్యారంటీలను అమలు చేయాల్సిందే
- కేబినెట్‌లో వాటికి ఆమోదం తెలిపి నిధులు విడుదల చేయాల్సిందే
- మల్యాల ప్రజాహిత యాత్రలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

### ఎంపీ బండి సంజయ్ కుమార్

సూర్య మల్యాల



"ఎల్లుండి రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీల అమలుకు ఆమోద ముద్ర వేయడంతో పాటు వాటి అమలుకు సరిపడ నిధులన్నీ విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి" అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాహిత యాత్రలో (మిగతా 2లో)



# మీకు మరో 4 రోజులే గడువు

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా మల్యాల నియోజకవర్గంలో పర్యటిస్తున్న బండి సంజయ్ మల్యాల మండల కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి పూలు చల్లి, టపాసులు పేల్చి, హారతి పట్టి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 గ్యారంటీల అంశాన్ని ప్రస్తావిస్తూ ."మహాలక్ష్మీ పథకం కింద కోటిన్నర మంది మహిళలకు నెలకు 2 వేల 500 రూపాయల చొప్పున ఇవ్వాలి. రైతు భరోసా కింద ఎకరాకు 15 వేల చొప్పున 50 లక్షల మంది రైతులకు ఎంత ఖర్చవుతుందో ఆ మేరకు నిధులు విడుదల చేయాలి. రాష్ట్రంలో 15 లక్షల మంది వ్యవసాయ కూలీలకు ఎకరాకు 12 వేల రూపాయలిస్తామని,వరి పంటకు ఎకరాకు 500 చొప్పున బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు. వాటికయ్యే ఖర్చును కూడా తక్షణమే విడుదల చేయాలి. ఇందిరమ్మ ఇండ్ల కింద ఇండ్లు లేని 25 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామన్నరు. ఆ నిధులను విడుదల చేయాలి. చేయూత పథకం కింద వృద్దులు, వికలాంగులు, వితంతవులకు ఒక్కొక్కరికి 4 వేల రూపాయల చొప్పున మంజూరు చేయాలి. యువ వికాసం కింద ఒక్కో విద్యార్థికి 5 లక్షల చొప్పున విద్యా భరోసా కార్డు ఇవ్వాలి. ఇవన్నీ కూడా మీరు ప్రకటించిన 6 గ్యారంటీల జాబితాలోనే ఉన్నాయి. వంద రోజుల్లో వీటిని అమలు చేస్తామని ఎన్నికలకు ముందు ఇంటింటికీ తిరిగి హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో కూడా పెట్టారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి మీకు మరో 4,5 రోజులే టైముంది మాట నిలబటెట్టు కుంటారో మాట తప్పి చరిత్ర హీనులుగా మిగులుతారా తేల్చుకోండి అని పేర్కొ న్నారు. కేటీఆర్‌కు కండకావరంతో కన్నుమిన్నూ కానకుం డా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నేను పార్లమెంట్ కు వెళ్లలేదట. ప్రశ్నలు అడగలేదట. పైసా తేలేదేట. కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నడు ఒక్కసారి లోక్ సభ రికార్డులు తెచ్చుకుని చూడు.. ఎన్ని నిధులు తెచ్చానో లెక్కలన్నీ ఉన్నయ్.. చదువుకో మీ అయ్య లెక్క పార్లమెంట్ కు పోకుండా తాగి పండుకోలే చారిత్రాత్మక తెలంగాణ బిల్లుపై చర్చ జరుగుతుంటే కూడా మీ అయ్య వెళ్లి ఓటేయకుండా తాగి పండుకున్నడు సిగ్గు లేకుండా నా గురించి మాట్లాడుతున్నవా? నీకు దమ్ముంటే పార్లమెంట్ బీఆర్ఎస్ సభ్యులు ఎన్నిసార్లు సభకు వెళ్లారో, నేను ఎన్నిసార్లు వెళ్లానో బయట పెట్టు"అంటూ సవాల్ విసిరారు%ొా% ఈనెల 12న కరీంనగర్ లో బీఆర్ఎస్ కదన భేరీ నిర్వహించడంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు "ప్రజలంతా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఊడ్చిపారేసినా సిగ్గు లేకుండా కదన భేరీ నిర్వహిస్తున్నరు. ఆ సభలో కేసీఆర్ ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ చెబితే తప్ప మిమ్ముల్ని ఎవరూ నమ్మే పరిస్థితి లేదు"అని అన్నార అంతకుముందు తాటిపల్లిలో శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకు న్నారు అనంతరం తాటి పెల్లిలో వివేకానంద విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి నియోజకవర్గం ఇన్చార్జిబొడిగ శోభక్క ,బిజెపిజిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రావు ,జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు, బిజెపి మండల అధ్యక్షులు నేరెళ్ల శ్రావణ్ కుమార్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ ,ఎంపీటీసీలు సంగం రవి, ముదిగంటి వనిత రాజురెడ్డి ,కొల్లూరి గంగాధర్ ,బిజెపి నాయకులు బొట్ల ప్రసాద్, కేలేటి రమేష్ ,కొక్కెర మల్లేష్ యాదవ్ ,జనగం రాములు, గుడేటి గంగారం, కొండవేని మల్లిఖార్జున్ ,కందుల వినోద్ ,బండారి సాగర్ ,మామిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పొరపాటుతో అధికారం కోల్పోయాం

**- గంభీరావుపేట మండల కార్యకర్తల సమావేశంలో కేటీఆర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

చిన్న పొరపాటుతో అధికారం కోల్పోయామని ఆయన అధికారం కోల్పోవడం కూడా మన మంచికే అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి కార్యకర్తల విస్తృత సమావేశానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యతిధిగా హజరై ప్రసంగించారు. తొమ్మిదినర్ర ఏళ్ల కేసీఆర్ పాలనలో ప్రజలు బి ఆర్ ఎస్ కు బ్రహ్మరథం పట్టారన్నారు. అధికారంలో ఉన్నప్పుడే కాంగ్రెస్ గుండెల్లో రైల్లు పరిగెత్తించామని కేటీఆర్ అన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి ఫోర్ ట్వోంటీ వాగ్దానాలు ఇచ్చి అధికాంలోకి వచ్చిన కాంగ్రెస్ వందరోజులు కాకముందే సీఎం రేవంత్ రెడ్డి సతమతమవుతున్నాడని కేటీఆర్ పేర్కోన్నారు. కేసీఆర్ మంజూరీ చేసిన రోడ్లు, ప్రజేక్టులు, ఉద్యోగాలను కాంగ్రెస్ ఖాతాలో వేసుకోని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, భాజాపాలకు ఓటు వేస్తే మనకు ఓరిగేది ఏమిలేదని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ కేసులు, జైళ్లకు భయపడేది కాదని, ప్రజాసమస్యలపై కాంగ్రెస్ పార్టీని నిలదీస్తామని కేటీఆర్ వెల్లడించారు. పదవులు, రాజకీయం కోసం పార్టీలు మారే నేతలు వదిలేద్దాం, పార్టీకోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని కేటీఆర్ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఇప్పటి నుంచి కార్యకర్తల బాగోగులే తన బాగోగులుగా చూసుకుంటాని వెల్లడించారు. జరగుబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపొందేలా కార్యకర్తలు పాటుపడాలన్నారు. కరీంనగర్ లో 12వ తేదిన జరిగే కథనభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతకు ముందు తెర్లుమద్దిలో మల్లిఖార్జున స్వామి దేవాలయాన్ని కేటీఆర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగా కరుణ జడ్పిటిసి కోమిరిశెట్టి విజయ లక్ష్మణ్ సెస్ డైరెక్టర్ నారాయణ రావు పట్టణ అధ్యక్షులు వెంకట్ యాదవ్ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధే నా లక్ష్యం

**- నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యంగా ముందుకు**

**- త్వరలోనే ఐటీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్**

**- రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్**



**సూర్య-గోదావరిఖని:** ప్రజల సంక్షేమం-అభివృద్ధే తన లక్ష్యం అని, ఆ రెండింటిని రెండు కళ్లలాగా చూస్తూ రామగుండం నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలప డానికి తాను ఎమ్మెల్యే గా ప్రమాణస్వీకారం చేసిన నాటి నుండే పట్టుదలతో కృషి చేయడం జరుగుతుందని స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో పట్టణ ప్రగతి, సిడిపి, డిఎంఎఫ్ టి,15వ ఆర్థిక సంఘం నిధులు మొత్తం రూ.6.5 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ప్రజాక్షేత్రంలో సుపరిపాలనే లక్ష్యంగా ముందుకు సాగాలనే ఆశయంతో నిధుల కొరతతో సతమతమవుతున్న రామగుండం నియోజకవర్గానికి పెండింగ్ లో ఉన్న బకాయిలను తీసుకువచ్చేందుకు ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి తీసుకురావడం జరిగిందని వివరించారు. రామగుండం మున్సిపల్ కార్పొరే షన్‌తో పాటు నియోజకవర్గానికి, పారిశ్రామిక ప్రాంతానికి, కర్షక ప్రాంత అభివృద్ధికి కార్యసాధ కునిలాగా నిరంతరం శ్రమిస్తూనే ఉంటానని ప్రజా సంక్షేమమే నా ధ్యేయమని ప్రజా అభివృద్ధి నా లక్ష్యమని అన్నారు. త్వరలోనే ఐటి ఉద్యోగాల కోసం వివిధ కార్పొరేట్ కంపెనీలకు ఇంటర్వ్యూ లకు వెళ్లే వారికి ఐటీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను కూడా త్వరలోనే రామగుండం నియోజకవర్గంలో ఏర్పాటు చేసుకోవడం జరుగు తుందని రాజ్ ఠాకూర్ చెప్పారు. గతంలో కూలి పనికి రూ.15 లక్షలు వసూలు చేసిన చరిత్ర కలిగిన రామగుండం నియోజకవర్గంలో నయా పైసా లేకుండా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా తాను పనిచేయడం జరుగుతుందని, ఎవరైనా ఒక్క రూపాయి అడిగిన పోలీసుల సహకారంతో వారిని శ్రీకృష్ణ జన్మస్థానానికి పంపించడం జరుగుతుం దని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ఏడాదిలో ఖచ్చితంగా రెండు లక్షల మంది నిరుద్యోగ యువతకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగాలు ఇచ్చి తీరుతారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగు తుందని, పేదలకు ఆరోగ్య బీమా రూ.10 లక్షలతో పాటు రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని, రేపటినుండి ఇల్లు లేని నిరుపేద లకు ఇందిరమ్మ ఇంటి పథకం ప్రారంభిం చబోతు న్నామని చెప్పుకొచ్చారు. ఇంకా ఈ కార్యక్ర మంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేరేనా..!?

(మొదటి పేజీ తరువాయి)

వాళ్ళు సంబంధిత కార్యాలయాల్లో దరఖా స్తులు చేసుకోవాలని సూచించింది. అసెంబ్లీ ఎన్ని కల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారం టీలతోపాటు పలు పథకాలను ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ 5 లక్షల రూపాయలు అందజేస్తామని ప్రకటించింది.

**ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం.**

ఈనెల 11 న సోమవారం భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టనున్నారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్రూములు ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను నేటి వరకు ఏ ఒక్క లబ్ధిదారులకు ఇచ్చిన దాఖలాలు లేకుండా పోయాయి. ఆ తర్వాత గృహలక్ష్మి పథకం కింద సొంత స్థలం ఉన్నవారికి, తెల్ల రేషన్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, రూ లక్ష లోపు సంవత్సర ఆదాయము, ఇంటి స్థలం పట్టా పత్రం ఉన్నవారి నుంచి గత ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. ఇల్లు మంజూరు చేస్తామని అందుకు రూ 3 లక్షలు అందజేస్తామని ఎన్నిక లకు ముందు ప్రకటించింది.ఆ మేరకు జిల్లాలో 33,916 నిరుపేదలు దరఖాస్తు చేసుకోగా 25402 మందికి మాత్రమే మంజూరు చేయగా బ్యాంకు ఖాతాలు తెరిచిన ఆశావహుల కల నెరవేరలేదు. అంతలోనే ఎన్నికల కోడ్ రావడంతో లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ఆశలు పెంచుకున్నారు.

**జిల్లాకు పదివేల ఇళ్ల మంజూరు..**

పెద్దపల్లి జిల్లాలో మంథని, పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాలు ఉన్నాయి. నియోజకవర్గానికి 3,500 చొప్పున సుమారు 10 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసే అవకాశాలు ఉన్నాయి. ఇల్ల కోసం ఇప్పటికే డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నారు. ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున మంజూరు చేస్తే రాష్ట్రంలో 119 నియోజకవర్గాలకు 4,16,500 ఇళ్లను మంజూరు చేయనున్నారు. కాగా మిగతా 33,500 ఇళ్లను ప్రత్యేక కోటాలో ముఖ్యమంత్రి, ఇన్చార్జి మంత్రులు మంజూరు చేయనున్నట్లు సమాచారం.

**ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరణ.**

ఇందిరమ్మ పథకం కింద ఇంటి స్థలం ఉన్నవారికి రూ 5 లక్షలు మంజూరు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహించిన ప్రజా పాలనలో లక్షలాది నిరుపేదలు ఆరు గ్యారెంటీల పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా స్థలం లేని పేదలు ఎవరైనా ఉన్నవారికి పథకానికి అర్హులుగా నిర్ణయించారు. ఇందులో భాగంగా 400 చదరపు అడుగుల్లో ఇంటి నిర్మాణం చేపట్టనున్నారు. పథకం అమలులో భాగంగా పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే జిల్లా ఇన్చార్జి మంత్రుల ఆమోదంతో కలెక్టర్ లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయనున్నారు. మంజూరు చేసే ఐదు లక్షలకు నాలుగు విడతల్లో బేస్ మెంట్ పూర్తయిన తర్వాత ఒక లక్ష, రూఫ్ లెవెల్ పూర్తయిన తర్వాత ఒక లక్ష, పైకప్పు పూర్తయిన తర్వాత రెండు లక్షలు, మొత్తం ఇల్లు పూర్తయిన తర్వాత ఒక లక్ష చొప్పున బిల్లులు చెల్లించనున్నారు. ఇట్టి ఇళ్ల నిర్మాణాలను మూడు నాలుగు డిజైన్లలో నిర్మించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. మహిళల పేరిటనే ఇళ్ల మంజూరు చేయనున్నారు. మొదటి దశలో సొంత స్థలం ఉన్నవారికి, రెండవ దశలో పూర్తిగా భూమి లేని వారికి, మూడవ దశలో గుడిసె ఉన్న, గడ్డితో పైకప్పు ఉన్నవారికి ,మట్టి గోడలు ఉన్నవారికి మొత్తానికే ఇల్లు లేక ఉండే వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఎటువంటి అక్రమాలు చోటు చేసుకోకుండా ఆధునిక సాంకేతికతతో అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎట్టకేలకు నిరుపేదల సొంతింటి కల నెరవేరనుంది.

# బూత్ అధ్యక్షుల సమ్మేళనంను విజయవంతం చేయాలి...

## - కరీంనగర్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి

**సూర్య తిమ్మాపూర్/ కరీంనగర్ ప్రతినిధి**

మార్చి 12 హైదరాబాద్ లో జరిగే బీజేపీ బూత్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి కోరారు. హైదరాబాద్ లో నిర వ్వహించే సభను విజయవంతం చేసే క్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని పోరండ్ల లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన భాస్కరాచారి మాటా ్డుతూ త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సందర్భంగా బూత్ స్థాయి కార్యకర్తల్లో చైతన్యం నింపే దిశలో బూత్ అధ్యక్షుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ పార్టీ ఆదేశాల మేరకు నిర్దేశించిన గావ్ చలో అభియాన్, లాభార్థి సంపర్క్ అభియాన్, తదితర



కార్యక్రమాలలో ముఖ్య కార్యకర్తలు భాగస్వా ములు కావాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న బండి సంజయ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించు కోవాలని పిలుపునిచ్చారు.ప్రధాని నరేంద్ర మోదీ అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను వివరించేందుకు సంచార సాంకేతిక మాధ్యవ ంతో కూడిన (మొబైల్ డిజిటల్ టివి వ్యాన్ ) వాహనం ద్వారా జరిగిన కార్యక్రమాన్ని స్థానిక ప్రజలతో కలిసి వీక్షించారు. మాజీ జడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి, మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వ రాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీని వాస్,అంబటి తిరుపతి రాజు,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అంబటి తిరుపతి రాజు, మాజీ సర్పంచ్ తోడేంగ కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, కిసాన్ మోర్చా అధ్యక్షులు కంది రాజేందర్ రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కందుకూరి విశ్వరూపాచారి, మాడిశెట్టి వెంకటేశ్వర్లు,చింతల సంపత్ రెడ్డి,అన్నాడి రమణా రెడ్డి, మధు, రమేష్ పాల్గొన్నారు.

# మహమ్మాయి ఆలయాన్ని దర్శించుకున్న ఆర్టీసీ ఎండీ వి.సి.సజ్జనార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎలగందల్ గ్రామంలోని పురాతన మహమ్మాయి ఆలయంలో అమావాస్య సందర్భంగా ఆర్టీసీ ఎండీ వి.సి.సజ్జనార్ పూజలు చేశారు. వీరినిఎలగందల్ ఎంపి టిసి మంద రమేష్ గౌడ్ శాలువా కప్పి స్వాగతం పలికారు.పురాతన మహామ్మాయి ఆలయ ప్రాశస్త్యాన్ని సజ్జనార్ కి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుండోజు లక్ష్మణ్, వెంకటాచారి, పూజారులు చిలుకూరు తిరుపతయ్య, కొత్తపెల్లి బ్రహ్మాచారి, పొన్నం ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ పురుషుల పొదుపు సహకార సంఘం వార్షిక సమావేశం



**సూర్య తిమ్మాపూర్/కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామంలో శ్రీరామ పురుషుల పొదుపు సహకార సంఘం వార్షిక సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో పాలకవర్గం, సభ్యులు పాల్గొని సంఘం వార్షిక ప్రణాళిక గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కేతిరెడ్డి యెల్లరెడ్డి, సంఘం డైరెక్టర్లు, గణకులు కొట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతి నగర్ లోని బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయురాలికి ఇవే మా ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి శ్రీనివాస్, సంధ్యా, సప్న ,రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం

## గుండ్లపల్లి తాజా మాజీ సర్పంచ్ బేతేల్లి సమతా రాజేందర్ రెడ్డి

**సూర్య గన్నేరువరం**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని గత పాలకులు అభివృద్ధిని విస్మరించి అవినీతికి పెద్దపీట వేశారని గుండ్లపల్లి తాజా మాజీ సర్పంచ్ బేతేల్లి సమత రాజేందర్ రెడ్డి అన్నారు. గుండ్లపల్లి లో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు 21 కిలోమీటర్ల దూరం డబుల్ రోడ్డు నిర్మాణానికి తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు అనుమతి ఉత్తర్వులు జారీ చేశారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ డబుల్ రోడ్డు నిర్మాణం కొరకు అహర్నిశలు కృషిచేసి అనుమతులు ఇప్పించారని అన్నారు. గన్నేరువరం మండల ప్రజలు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు రుణపడి ఉంటారని అన్నారు. కాంగ్రెస్ ప్రజల అవసరాలకు అనుగుణంగా పరిపాలించే ప్రజా ప్రభుత్వమని కొనియాడారు. గత ప్రభుత్వం హయంలో డబుల్ రోడ్డు నిర్మాణంకు ఎలాంటి అనుమతులు రాకుండానే ఎన్నికలలో ఓట్ల కోసం ప్రజలను మభ్య పెట్టేందుకు శిలాఫలకాలతో బైక్ ర్యాలీలతో సన్మాన సభలతో హంగులు ఆర్భాటాలు చేశారని అయినా ప్రజలు బిఆర్ఎస్ ను బొంద పెట్టారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ప్రజలు నమ్ముతున్నారని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ తెలంగాణలోని అన్ని స్థానాలలో విజయదుందుభి మోగిస్తుందని అన్నారు.డబుల్ రోడ్డు నిర్మాణానికి అనుమతుల పట్ల గన్నేరువరం మండల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. డబుల్ రోడ్డు నిర్మాణానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వ%శీ%గల సత్యనారాయణ రెడ్డి, చాడ తిరుపతిరెడ్డి, చింతల పరుశరాములు, కాల్వ పెద్ద కొమురయ్య, వంగల రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భవానీశంకర కల్యాణ మహొత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణం భగత్‌నగర్‌లో గల శ్రీ భవానీశంకర దేవాలయం నందు ఆదివారం స్వామీ వారి కల్యాణ మహొత్సవం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పురాణం మహేశ్వరశర్మచే అత్యంతవైభంగా జరిగినది. ఇట్టి కార్యక్రమం లో భగత్నగర్‌కు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయిన కోరా విద్యార్థి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




నగరంలోని కోరా ఉన్నత పాఠశాలలో చదువుతున్న యోగేశ్వరి తొమ్మిదో తరగతి విద్యార్థి రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటిలో పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరిచి జాతియ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయింది. ఈ నెల 15వ తేదీన గుజరాత్ ధగ్గరలో ఉత్తరప్రదేశ్ లోని దాద్రా ప్రదేశంలో ఆనంద్ ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్లో జాతియ స్థాయి హండ్ బాల్ పోటీల్లో పాల్గొనడానికి యోగేశ్వరి మార్చి 15 నుండి 21 వ తేది వరకు జరుగుతున్న పోటీలకు హాజరుకానుంది. దీనికి గాను పాఠశాల యాజమాన్య%శీ% విద్యార్థికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి డైరెక్టర్లు వరప్రసాద్ రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగళసంతోష్ రెడ్డి విద్యార్థికి, విద్యార్థి అమ్మకి శాలువా,పుష్పగుచ్ఛం మెమొంటో బహుమతితో సత్కరించి తగిన శిక్షణ ఇచ్చిన పి.ఇ.టి దుర్గరాజుకి శుభాకాంక్షలు తెలియచేశారు. కోరా పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి నుండి, రాష్ట్రస్థాయి, రాష్ట్ర స్థాయి నుండి జాతీయస్థాయికి ఎంపికయి నందుకు యోగేశ్వరినిని ప్రశంసించారు.



# ఘనంగా గౌతమి హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట పట్టణంలోని గౌతమి హైస్కూల్ లో ఆదివారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమి హైస్కూల్ కరస్పాండెంట్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్య సాధన కోసం కృషి చేయాలని కోరారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గౌతమి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోమల్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల శిరీష, ఆకుల శ్రీనివాస్, పల్లె రాజు, ఇంద్రసేనారెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కాగా పిల్లల ఆటపాటలతో, డ్యాన్స్ నృత్యాలు చేయగా వారి తల్లి దండ్రులు మైమరిచిపోయారు.

# మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. అనాథ పిల్లల ఆశ్రమంలో పిల్లలకి స్కూల్ పాడ్స్ , పెన్సిల్, స్కేల్స్, పెన్నులు, స్వీట్స్ ,అల్పాహారం పంపిణీ చేశారు. వృద్ధాశ్రమంలో ఫ్యాన్స్ అందజేయడం జరిగింది. దాత సాయి ప్రణీత్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న, శ్రీనివాస్, విక్రమ్, రంజిత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల విస్తృత తనిఖీలు

## - పలు వాహనాలు సీజ్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని సైదా పూర్ ఎక్స్ రోడ్ వద్ద ఆదివారం టౌన్ సిఐ బొల్లం రమేష్ ఆధ్వర్యంలో పోలీ సులు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న పది వాహనాలకు ఫైన్ విధించారు. రిజిస్ట్రేషన్ కాకుండా రోడ్లపై తిరుగుతున్న మూడు మోటర్ సైకిల్, ఒక ఫార్చునర్ కారును పట్టుకొని ఫైన్ చేశారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ వాహనాలను నడిపేవారు తప్పనిసరిగా తమ వెంట వాహన రిజిస్ట్రేషన్ పత్రాలను దగ్గర ఉంచుకోవాలని, ఇన్సూరెన్స్, ఇతర సర్టిఫికెట్లు ఉండాలని అన్నారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు రోడ్లపైకి తీసుకురాకూడదని, ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం జరిగితే వారిని గుర్తించడం కష్టమవుతుందని, ఇంతే కాకుండా ప్రమాదం జరిగిన వ్యక్తికి కూడా ఇన్సూరెన్స్ సౌకర్యం పొందకుండా అవుతుందని అన్నారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. తప్పనిసరిగా వాహనంతో పాటు దానికి సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని ఆయన అన్నారు. ఈ తనిఖీల్లో పలువురు పోలీసులు, జవానులు పాల్గొన్నారు.



# మహిళా చైతన్య దీప్తి సావిత్రీబాయి పూలే

**సూర్య జగిత్యాల టౌన్**

మహిళా అభ్యున్నతికి కృషి చేసిన మొట్ట మొదటి బహుజన మహిళ సావిత్రీబాయి పూలే అని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు.ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని నేతాజీ వృత్తి విద్య కాలేజీలో టీ బీసీ విద్యార్థి జేఏసీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే వర్ధంతి వేడుకలు జరిపారు.ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ సావిత్రీబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను, ఉద్యోగులను 12 మందిని పట్టు శాలు వల్తో, అవార్డులతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రీబాయి లాంటి సామాన్య మహిళ సామాజిక చైతన్యం నేటి తరం మహిళలకు, మహిళా ఉపాధ్యా యులు, ఉద్యో



గులకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయ కమన్నారు. బాల్య వివాహాలకు,మూఢ నమ్మ కాలకు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా బల మైన ఉద్యమం నడిపించిందని,వితంతు పునర్వివాహాల కోసం కృషి చేసిందన్నారు.1997 లో సావిత్రీబాయి పూలే సంస్మరణార్థం భారత ప్రభుత్వం పోస్టల్ స్టాంపు ను విడుదల చేసిందని,పూణే యూనివర్సిటీకి సావిత్రీబాయి పూలే పేరు పెట్టారని,మహారాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి పూలే పేరిట స్మారక భవనాన్ని నిర్మిస్తున్నారని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం సైతం జ్యోతిరావు పూలే, సావిత్రి భాయి పూలే ల స్మారకార్థం ఒక భవనాన్ని హైదరాబాద్ లో నిర్మించాలని కోరారు. ఈకార్య క్రమంలో టీబీసీ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి విజయ్,ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్, ఆర్గనైసింగ్ కార్యదర్శి వెలముల ప్రకాష్,ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు ధోనూరి భూమాచారి, జిల్లా కార్యదర్శి పి.నవీన్,మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, కార్యదర్శి పుప్పాల విజయ, మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగం జలజ, సంయుక్త కార్యదర్శి బక్కశెట్టి లక్ష్మీ, సంక్షేమ జిల్లా ప్రధాన కార్యదర్శి ములస్తం శివ ప్రసాద్, ,టీ బీసీ జేఏసీ సంక్షేమ, యువజన, విద్యార్థి, మహిళా, ఉద్యోగ జేఏసీ జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ వద్ద ఆదివారం మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి బైక్ ర్యాలీ ని ప్రారంభించి, కొత్త బస్టాండ్ పాతబస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆకాశమే హద్దుగా మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, సమాజంలో తమకంటూ ఓ ప్రత్యేకత, హోదాను, గుర్తింపును తెచ్చుకుంటున్నారని అన్నారు. కీలక పదవుల్లోనూ రాణిస్తున్నారని, రాజకీయంగానూ తమ ప్రతిభను నిరూపించు కుంటున్నారని అన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ధీటుగా రాణిస్తున్నారన్నారు. మహిళలు ధైర్యంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. దేశ స్థితిగతులు మార్పులో మహిళలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. రాణి రుద్రమాదేవి, వీరనారి ఝాన్సీలక్ష్మీబాయి వంటి మహనీయులు కనబడు తారని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరోచిత ఉద్యమాన్ని నడిపించిన మల్లు స్వరాజ్యమూ ఇప్పటి తరానికి ఆదర్శ ప్రాయమని జ్యోతి అన్నారు. అంతరిక్షం వరకు దూసుకుపోయి తన జీవి తాన్ని జాతికి అంకితం చేసిన కల్పనాచావ్లా, అంధురాలైనప్పటికీ మహిళల అభ్యున్నతికై పోరాడిన హెలెన్కెల్లర్ కూడా ఒక ధీర వనితేనని చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత, మహిళలు పాల్గొన్నారు.

## కష్టానికి గుర్తింపే మహిళా దినోత్సవం

**- మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల**

ఎందరో వనితల కష్టానికే గుర్తింపే అంతర్జాతీయ మహిళా దినోత్సవమని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని మహిళల కిట్టి పార్టీ ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఆదివారం వాసవి గార్డెన్స్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ మహి ళలు ఐకమత్యంతో తమ సమస్యలను సాధించుకోవాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళల పట్ల ఉన్న వివక్షను బద్దలు కొట్టడమే ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించాలంటే విద్య కీలకమన్నారు. అన్ని రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను గుర్తించి వారిని గౌరవించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. మాజీ మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. మారుతున్న కాలనికి అను కూలంగా మహిళలు చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత , కిట్టి పార్టీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.





## రైతులకు నీళ్లు వెంటనే విడుదల చేయాలి మాజీ మంత్రి డిమాండ్

**సూర్య ఎండపల్లి**

మండలంలోని ముంజంపల్లి మారేడుపల్లి గ్రామాల రైతుల వరి పొలాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ గోదావరి పక్కనే ఉన్నప్పటికీ దాదాపు 50 సంవత్సరాలు నీళ్ల లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాము కెసిఆర్ రైతులకు ఇబ్బంది కలగకూడదని తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. నీళ్ల కోసం కెసిఆర్ ప్రత్యేకమైన దృష్టి పెట్టి చెరువు ల అన్నిటిని మరమ్మతు చేసి నీళ్లు నిండుకుండలా ఉండాలని బ్రహ్మాండంగా ఏర్పాటు చేశారు తెలంగాణ రైతులందరికీ తెలుసు 9 సంవత్సరాల పాటు రాష్ట్రంలో ఒక్క ఎకరం పంట ఎండిన దాఖలాలు లేవు ప్రభుత్వం రైతులకు మద్దతుగా ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుంది వర్షాలు ఎక్కువ పడలేదని కానీ ఎన్నడూ లేని విధంగా ఈ వర్షాకాలం మాత్రం ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువగా పడ్డాయి కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్ల ప్రాజెక్టులు నిల్వ ఉంచలేకపోయారు. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు పైన నీళ్లు ఆపడానికి పరిష్కారం మార్గం ఉన్నది కానీ వాళ్లు చేయట్లేదు కావాలని నీళ్లు రావు అని ప్రయత్నం చేస్తుంది గత సంవత్సరం ప్రాజెక్టు నీళ్ళు ఏప్రిల్ మే నెలలో మొత్తం చెరువులు నిండుకుండ లాగా ఉండేవి అని అన్నారు. ముంజంపల్లి మారేడుమిల్లి 18 వందల ఎకరాల్లో వరి సాగు చేసుకున్నారు పెట్టుబడి పెట్టి ఖర్చులు పెట్టుకున్నారు . కచ్చితంగా వేమునూరు పంప్ హౌస్ వాళ్లు ఓపెన్ చేసి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ ధావ వసంత, పాలకుర్తి ఎంపీపీ వాళ్ల అనసూర్య రామ్ రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్, గ్రామ అధ్యక్షుడు కొమ్ము సంజీవ్, ఎంపిటిసి గాజుల మల్లేశం, ఏలేటి కృష్ణారెడ్డి, గంధం లక్ష్మీనారాయణ, మ్యాన రాయమల్లు, గంధం తిరుపతి, ఆవుల మల్లేశం, చొప్పదండి బుచ్చి లింగయ్య టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని శివ నందిని ఉన్నత పాఠశాలలో 2004- 2005 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం వెంకటాపూర్ గ్రామ శివారులో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ , వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. ఇలాగే చిన్ననాట స్నేహబంధం కొనసాగాలని కోరుకుంటున్నామన్నారు.



సూర్య జగిత్యాల



## మున్సిపల్ చైర్మన్ కు బుగ్గారం పద్మశాలిల సన్మానం

**సూర్య జగిత్యాల టౌన్**

జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ను ఆదివారం జగిత్యాలలోని మున్సిపల్ చైర్పర్సన్ నివాసంలో బుగ్గరం గ్రామానికి చెందిన పద్మశాలి సేవా సంఘం సభ్యులు కలిసి సన్మానించారు. చైర్ పర్సన్ కు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుగ్గరం పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు మహేష్, ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా రైస్ మిల్ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అన్వర్

**సూర్య -కోరుట్ల**

జగిత్యాల జిల్లా రైస్ మిల్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కోరుట్ల పట్టణానికి చెందిన 21వ వార్డు కౌన్సిలర్ ఎండి అన్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సమావేశమైన సభ్యులు అన్వర్ను ఇతర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో రైస్ మిల్ డ్రైవర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తానన్నారు. నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ రుణపడి సేవలందిస్తానని అన్నారు. ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా ఖలీల్, కోశాధికారిగా రవి ఎన్నికయ్యారు.



## అంగరంగ వైభవంగా దుబ్బ రాజన్న రథోత్సవం

**- వేలాదిగా తరలివచ్చిన భక్త జనం**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల లోని ప్రఖ్యాత శైవ క్షేత్రం శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన రథం పై స్వామివారిని ఆసీనులు గావింపజేసి డోలు సన్నాయి వాయిద్యాలు, మేళ తాళాలు, డప్పుల చప్పుళ్లతో ఆలయం చుట్టూ ఊరేగింపుగా తీసుకువెళ్లారు. శివసత్తుల పూనకాలు, ఒగ్గు కళాకారుల నృత్యాలు, కాగడాల వెలుతురులో వేలాది మంది భక్తులు వెంట రాగా స్వామి వారు రథం పై ఊరేగింపుతుంటే భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. రథం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ రథోత్సవంలో ఆలయ ఛైర్మన్ పోరండ్ల శంకరయ్య, ఈ వో అనూష, ఆయా గ్రామాల ఎంపిటీసీలు, మాజీ సర్పంచులు, ఆలయ సిబ్బంది, అర్చక బృందం, పాల్గొన్నారు.

# రంగినేని ఎల్లమ్మ సాహిత్య పురస్కార ప్రధానోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**

రంగినేని ఎల్లమ్మ సాహితీ పురస్కారం 2024 గాను రెప్పవాలని రాత్రి కవితా సంపుటి రచయిత వంశీకృష్ణ అందుకున్నారు.రాంగినేని ట్రస్టులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందుకున్నారు.ఈరోజు రంగినేని సుజాత మోహన్ రావు ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రంగినేని ఎల్లమ్మ సాహిత్య పురస్కారం 2024 ప్రధానోత్సవ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా లోకకవి అందెశ్రీ ముఖ్య అతిథులుగా పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి,ఈనాడు తెలంగాణ సంపాదకులు డిఎన్.ప్రసాద్,ప్రముఖ కవి జూకంటి జగన్నాథం పాల్గొన్నారు.ఈ సందంర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ రంగినేని సుజాత మోహన్ నిరాశ్రయులైన చిన్నారులను చేరదీసి వారికి చక్కని విద్యాబుద్ధులు నేర్పిస్తూ భావితరాలకు ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతూ పిల్లలందరికీ తల్లిదండ్రులు అయ్యారని అన్నారు.వయోవృద్ధులకు ఆశ్రయాన్ని అందిస్తూ వారందరికీ



కుటుంబ సభ్యులు లేని లోటును తీరుస్తూ సమాజంలో ప్రత్యేకమైన గౌరవాన్ని కలిగి మార్గదర్శకంగా నిలుస్తున్నారని అన్నారు.2001లో స్థాపించబడిన రంగనేనీ ట్రస్ట్ ద్వారా ఇప్పటికి దాదాపు 1500 మంది చిన్నారులకు విద్యా బుద్ధులు నేర్పి ఉత్తమ పౌరు లుగా తీర్చిదిద్దారని అన్నారు.అంతే కాకుండా సమాజంపై అత్యంత ప్రభావితం చూపే సాహిత్య రంగాన్ని ప్రోత్స హిస్తూ కవులను, రచయితలను గుర్తిస్తూ వారికి రంగినేని మోహన్ రావు తల్లి గారైన రంగినేని ఎల్లమ్మ పేరిట రంగినేని ఎల్లమ్మ సాహిత్య జాతీయ పురస్కారాన్ని 2005 నుండి నేటి వరకు కూడా విజయవంతంగా అందిస్తూ కవులను, రచయితల ను ప్రోత్సహిస్తూ సాహిత్య అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని అన్నారు.అందులో భాగంగా ఇప్పటి వరకు 18 పురస్కారాలకు వివిధ కవులు, రచయితలకు అందించారు. అందులో భాగంగా ఈ సంవత్సరం 66 మంది కవుల రచనలను పరిశీలించి రెప్పవాలని రాత్రి అనే కవితా సంపుటి ని ఉత్తమ మైనదిగా ఎంపిక చేసి రచయిత వంశీ కృష్ణకు 2024 రంగినేని ఎల్లమ్మ పురస్కారా న్ని అందిస్తూ పురస్కారం తోపాటు 25 వేల రూపాయ ల నగదు కానుకను కూడ అందించడం చాలా గొప్ప విషయమని, ఇంతటి సాహిత్య సేవ చేస్తున్న రంగినేని సుజాత మోహన్ రావు దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. అనంతరం పురస్కార గ్రహీతకు సన్మానం చేసి రంగినేని ఎల్లమ్మ సాహిత్య పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగినేని సుజాత, కవులు రచయితలు కార్యక్రమం కన్వీనర్ మద్దికుంట లక్ష్మణ్,ట్రస్ట్ కోశాధికారి నవీన్ కుమార్, నారాయణ శర్మ,పుర ప్రముఖులు, కవులు, కళాకారులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## సూర్య
## రాజన్న సిరిసిల్ల

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోటీలో సాన సత్యం..

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం మర్లపేట గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సాన సత్యం మార్కెట్ కమిటీ చైర్మన్ పోటీలో ఉన్నట్టు ఆదివారం మీడియాకు తెలిపారు. సాన సత్యం 1998 లో అది శ్రీనివాస్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరి విద్యార్థి ఉద్యమ నేతగా వైయస్సార్ పాదయాత్ర లో చురుకుగా పాల్గొన్నారు.అప్పటి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా మల్లేష్ యాదవు ఉన్న సమయం లో పార్టీ జెండా మోసి కార్యక్రమాలు చేయడం జరిగింది. అప్పటి ఎంపీ ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ పార్టీ కోసం చేస్తున్న కృషిని చూసి చొప్పదండి నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షునిగా ప్రకటించరు. 2020లో మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించారు.పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకునే వారికి అవకాశాలు కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ మార్కెట్ కమిటీ చైర్మన్ పోటీలో ఉన్నట్టు ఈ సందర్భంగా సాన సత్యం తెలిపారు.



## సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మునగడ కోసమే బిఆర్ఎస్ మహాధర్నా

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మునగడ కోసమే బిఆర్ఎస్ పార్టీ మహాధర్నా చేస్తుందని ఎలాంటి రాజకీయ లబ్ధి కోసం కాదని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,రాష్ట్ర నాయకులు గూడూరు ప్రవీణ్, అన్నారు. సిరిసిల్ల బిఆర్ఎస్ తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కేటీఆర్ ఏమి చేయలేదని కొంతమంది మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.కేటీఆర్ పుణ్యమాని కోట్ల రూపాయలు సంపాదించిన వాళ్లు కూడా ఈరోజు కేటీఆర్ ను విమర్శించడం సిగ్గుచేటు అన్నారు.కార్మికులకు ఉపాధి కల్పించా లనే ఉద్దేశంతో బతుక˘మ్మ చీరల ఆర్డర్లు ఇవ్వాలని, పాత బకాయిలు చెల్లించాలని ఈ నెల 15న ధర్నా చేస్తే దాన్ని రాజకీయం అనడం సిగ్గుచేటని అన్నారు. ఓడిపోయిన వ్యక్తిని కూడా సన్మానించిన వస్త్ర వ్యాపార యజమానులు పాత బకాయిలను ఎందుకు ఇప్పించలేదని అడగాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ కార్మికులను బతికించుకోవ డానికే బతుకమ్మ చీరల ఆర్డర్లను ఇచ్చి ఆదుకున్న ఘనుడని అన్నారు.కేకే మహేందర్ రెడ్డి బతుకమ్మ చీరల మాఫియా అని మాట్లాడడం అతనికి సిరిసిల్ల పద్మశాలిల పై ఎంత ప్రేమ ఉందో దీన్ని బట్టి అర్థమవుతుందని అన్నారు.ఈ సమావేశంలో దారుణం లక్ష్మీనారాయణ,వెంగళ శ్రీనివాస్, ఆకునూరి శంకరయ్య,మాన్య ప్రసాద్, గౌడ రాజు, ఏనుగుల ఎల్లయ్య,రాపేల్లి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహ కమిటీ ఏర్పాటు

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం స్థంభంపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహా కమిటి ఏర్పాటు చేశారు. ఇట్టి కమిటీలో నూతనంగా ఎన్నుకున్నరు. చైర్మన్ గా అక్కెనపెల్లి కరుణాకర్ ,వైస్ చైర్మన్ ల్యాగల మనోజ, జనరల్ సెక్రెటరీ అక్కెనపెల్లి కళ్యాణ్,కోశాధికారి అక్కెనపెల్లి అజయ్, వైస్ ప్రెసిడెంట్ కాసారపు బాలు,తునికి రంజిత్,తంగళ్ళపల్లి సంతోష్, అక్కెనపెల్లి హరీష్,అక్కెనపెల్లి కార్తిక్,కొట్టేపెల్లి అనిల్, చంద్రగిరి మధు,సెక్రెటరీ తంగళ్ళపల్లి హరీష్ ,గడ్డం భార్గవ్, పులి దిలీప్, ఎట్టం మారుతి, తాండ్ర అమర్,కొట్టేపెల్లి వంశీ,అక్కెనపెల్లి విజయ్,తంగళ్ళపల్లి అభి, జాయింట్ సెక్రటరీ రోమాల నరేష్,పొన్నం అరవింద్ ,అక్కెనపెల్లి సచిన్,అక్కెనపెల్లి సాయి ,లింగంపెల్లి రమేష్, గొర్రె విజయ్,అక్కెనపెల్లి సృజన్,అక్కెనపెల్లి పెద్ద విష్ణు,ప్రచార సెక్రెటరీ అక్కెనపెల్లి రాము,బీమారి సాగర్,అక్కెనపెల్లి ప్రదీప్ , పొన్నం అభిరామ్,అక్కెనపెల్లి విష్ణు,అక్కెనపెల్లి ఉదయ్,లీగల్ అడ్వైజర్, అక్కెనపెల్లి అజయ్,అడ్వజర్ అక్కెనపెల్లి రాజేష్,తంగళ్ళపల్లి అంజయ్య, పొన్నం శేఖర్,పులి శ్రీనివాస్ బుర్ర నరేష్, తంగళ్ళపల్లి కమలాకర్ ,అక్కెనపెల్లి మధుకర్, చిలుముల రమేష్, ఎర్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారత రాష్ట సమితి విద్యార్థి విభాగం కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా భారత రాష్ట సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు మహిళ విముక్తి ఉద్యమానికి మార్గదర్శకురాలు సత్య శోధనకు,సత్యసాదనకు ప్రతీక సావిత్రి భాయి,బాల్య వివాహా%శీ% చేసుకున్న స్త్రీ,భర్త మహాత్మ పూలే ప్రోత్సాహంతో స్వతహాగా చదువుకుని, బహుజన పేద మహిళల కోసం పాఠశాలలు స్థాపించి,మహిళా సేవా మండల్ నెలకొల్పి, నిరుపేద మహిళలకు ధైర్యాన్ని నూరిపోసి, జ్ఞానాన్ని అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన నారీమణి సావిత్రిబాయి పూలే అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు నవీన్, రవి,రాకేష్, స్వామి,జగన్, వంశీ, పవన్ గణేష్, నరేష్, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగాధర గడ్డపై గోదారమ్మ పరవళ్ళు..

**- ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రయత్నం..**

**సూర్య బోయినపల్లి**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భగీరథ ప్రయత్నం చేసి గంగాధర మండలం నారాయణ పూర్ రిజర్వాయర్ కు నీటి విడుదల చేయించడంతో నెల రోజుల వ్యవధిలో గంగమ్మ తల్లి రెండవ సారి సవ్వడి చేసింది. చొప్పదండి నియోజకవర్గం లోని రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోకుండా చివరి మడి వరకు సాగునీరు అందజేస్తామన్న మాటను నిలబెట్టుకుంటూ సకాలంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. పొట్ట దశలో ఉన్న పరి పొలాలకు జీవం పోస్తూ గంగాధర గడ్డపై గోదారమ్మ పరవళ్ళు తొక్కడంతో సంతోషం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు. చొప్పదండి నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని, అన్నదాతలు ఇబ్బంది పడకుండా అధికారులతో మాట్లాడి ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నారాయణపూర్ రిజర్వాయర్కు నీటిని విడుదల చేయించామన్నారు. ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారాన్ని నమ్మి అన్నదాతలు ఆందోళన చెందవద్దని, రైతులను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సాగు చేసిన పంటలు ఎండిపోకుండా సకాలంలో నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు చొప్పదండి నియోజకవర్గం రైతాంగం కృతజ్ఞతలు తెలిపారు.

## సిరిసిల్లలో జరిగే రాస్తారోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ , అసాముల సంఘం , వార్పిన్ వర్కర్స్ యూనియన్ , వైపని వర్కర్స్ యూనియన్ మరియు ఇతర అనుబంధ రంగాల ముఖ్య నాయకుల సమావేశం తంగళ్ళపల్లి పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కుడిక్యాల కనుకయ్య అధ్యక్షతన నిర్వహించారు.సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ , తంగళ్ళపల్లి ఆసాముల సంఘం ఆధ్యక్షులు గోనె పర్శరాములు మాట్లాడుతూ గత కొంతకాలంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన పవర్లూమ్, అనుబంధ రంగాల కార్మికులు , ఆసాములకు సరైన పని లేక అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని వెంటనే అందరికీ పని కల్పించాలని, ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు అందరి దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు.



యజమానులు కూడా వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా పవర్లూమ్స్ బందు పెట్టి ఆసాములకు భీములు , కోములు ఇవ్వకుండా కార్మికుల ఉపాది దెబ్బతీసి రోడ్డున పడేసి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని చూస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. యజమానులు ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునే విధంగా పోరాటం చేయాలని అన్నారు. సిరిసిల్లలో గత ప్రభుత్వం మీద ప్రస్తుత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం మీద గత ప్రభుత్వం రాజకీయంగా ఆరోపణలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. ఏది ఏమైనా ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే ఒకప్పటి మాదిరిగా సిరిసిల్లలో నేతన్నల ఆకలి చావుల ఆత్మహత్యలు మళ్ళీ పునరావృతం అయ్యే అవకాశం ఉన్నందున, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తీసుకొని వెంటనే యుద్ధ ప్రాతిపదికన పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న అందరికీ పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అందులో భాగంగానే సిఐటియు ఆధ్వర్యంలో మార్చి - 11 సోమవారం రోజున పెద్ద ఎత్తున సిరిసిల్లలో రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని వస్త్ర పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వారందరి కోసం జరుగుతున్న,ఈ కార్యక్రమంలో తంగలపల్లి లో పనిచేస్తున్న పవర్లూమ్, అనుబంధ రంగాల కార్మికులు , ఆసాములు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందరూ, సోమవారం ఉదయం 10 గంటల వరకు అందరూ సిరిసిల్ల కాలేజీ గ్రౌండ్ వద్దకు రావాలని తెలిపారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు అన్నల్దాస్ గణేష్ , సామల నర్సయ్య , గోరంతల రాజమల్లు , అన్నల్దాస్ గంగాధర్ , కోడం వేణు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - ఉల్లాసంగా, ఉత్సాహంగా 5కే రన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వ్యాయామంతోనే మానసికోల్లాసం తోపాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, దీనిపై అందరూ ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. వ్యాయామాన్ని దినచర్యలో ఒక భాగం చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివా రం కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని మానేరు డ్యాంపై 5కే రన్, వాకింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై 5కే రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండాలంటే ప్రతి రోజూ శారీరక వ్యాయామాన్ని చేయాలని సూచించారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యంగా ఉండవద్దని పేర్కొన్నారు. బాధ్యత లు, పని ఒత్తిడి ఎక్కువ ఉండడం వల్ల మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఒత్తిడి, మానసిక సమస్యల నుంచి బయటపడా లంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు. ఫిట్నెస్ పై కరీంనగర్ ప్రజల్లో ముఖ్యంగా మహిళల్లో అవగాహన కల్పించేం దుకు కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్టు అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయ మన్నారు. మార్కెటింగ్ శాఖ అధికారి పద్మావతి మాట్లాడుతూ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలనే ఉద్దేశంతో 5కే రన్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్లో సభ్యులుగా ఉన్న మహిళలు తమ దినచర్యలో సైక్లింగ్, రన్నింగ్, వాకింగ్ భాగం చేసుకోవాలని కోరారు. "తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్" ప్రతినిధులు మంచినీరు, స్నాక్స్ అందజేశారు. సైక్లింగ్లో రాణిస్తున్న మహిళా సభ్యులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జెండా ఊపి 5 కే రన్‌ను ప్రారంభించారు. వాకర్స్, మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్ర మానికి తరలివచ్చారు. వారితో కలిసి కలెక్టర్ దాదాపు మూడు కిలోమీటర్లు రన్నింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి పద్మావతి, కరీంనగర్ రన్నర్స్ అండ్ సైకిలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు పసుల మహేష్, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీలత, వన్ టౌన్ సిఐ సరిలాల్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, రన్నర్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ సభ్యులు విమల, హేమ భట్, స్వప్న, గాయత్రి ,గీతిక, కావ్య, ఉషా ఖండాల్, రవీందర్, శివ, రోహిత్, సంతోష్, శేఖర్, కిరణ్, అజయ్ ఖండాల్, అఖిల్, పరుశరాం, గులాబ్ సింగ్ చౌహాన్, శ్రీనివాస్, సాయి, పాల్గొన్నారు.



# బోర్ మోటార్ దించుతుండగ రైతులకు విద్యుత్ షాక్

## - ఒకరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు - బావుసాయిపేటలో విషాదం

**సూర్య కోనరావుపేట**

వ్యవసాయ పొలం వద్ద బోర్ మోటార్ దించుతున్న క్రమంలో పైపులు హైటెన్షన్ తీగలకు తగిలి విద్యుత్ షాక్‌కు గురై ఓ వ్యక్తి మృతి చెందగా, ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన తిక్కల భూమయ్య తన వ్యవసాయ పొలంలోని బోరు మోటర్ దించేందుకు గ్రామానికి చెందిన పంబాల భూమయ్య, కర్నాల మహేష్,పంబాల రాజు,తుపాకుల శ్రీనివాస్ నలుగురు రైతులు వెళ్లారు. బోర్ మోటార్ దించుతున్న క్రమంలో పైపులు పైన ఉన్న హైటెన్షన్ తీగలకు తగిలి షాక్ తగలడంతో పంభాల భూమయ్య (35) అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలపా లైన పంబాల రాజు, కర్నాల మహేష్, తుపాకుల శ్రీనివాస్ లను వేములవాడ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. మృతునికి భార్య అనిత,కూతురు గౌతమి, కుమారుడు రేశ్వంత్ లు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.





**- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

మృతి చెందిన పంబాల భూమయ్య కుటుంబాన్ని , చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేములవాడ ఏరియా హాస్పిటల్లో పరామర్శించారు. ప్రభుత్వం తరపున బాధిత కుటుం బాలను అన్ని విధాల ఆదుకుంటా మని హామీ ఇచ్చా రు. జడ్పీ ఛైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఎంపిపి చంద్రయ్య గౌడ్, సెస్ వైస్ చైర్మన్ దేవర కొండ తిరుపతి, ప్యాక్స్ చైర్మెన్ బండ నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మాజీ సర్పంచ్ గంగాధర్, నాయకులు రాఘవరెడ్డి, భైరగోని నందు గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం బాధిత కుటుంబా లకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# కళకు వన్నె తెచ్చిన అల్ఫోర్స్ మౌక్తికం





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నేటి పోటి ప్రపంచంలో ప్రతి విద్యార్థికి కళల పట్ల అవహగహన ఉండడమే కాకుండా అందులో పాల్గొనేందుకు ఆసక్తితో ఉండాలని "పద్మశ్రీ" అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్స్ మైదానంలో మౌక్తికం పేరుతో నిర్వహింపబడిన అల్ఫోర్స్ టైనీ టాట్స్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరైనారు. ముందుగా వారు సరస్వతికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రామాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కళల పట్ల అవగహనకలిగి ఉండమే కాక కాకుండా వాటిలో పాల్గొనాలని తద్వారా సమాజంలో సముచిత గుర్తింపు లభిస్తుందని చెప్పారు. నేటి ప్రపంచంలో మార్పులు చాలా త్వరగతిన చోటు చేసుకుంటునాయని విటన్నింటిని కూడా దైర్యంగా ఎదురుకొని అగ్రగామి గా ఉండాలని చెప్పారు. నేడు మన భారతదేశంలో ప్రతి అసాధారణ వ్యక్తి నుండి స్ఫూర్తి తీసుకొని ముందుకు పయనించాలని కోరారు. సాదరణ వృత్తి అయిన చేనేత రంగంలో అనేక లాభాలున్నాయని మరియు దేశానికి గొప్ప దిక్సూచి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. చేనేత రంగం ద్వారా ప్రభుత్వనికి అధిక ఆదాయం సమకుర్చడమే కాకుండా నిరుద్యోగులకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కొనసాగించడం జరుగుతుందని చెప్పారు. దేశానికి వెన్నుముక అయిన చేనేత కార్మికుల కృషి చాలా అభినందనీయమని చెప్పారు. ప్రపంచంలో జరుగుతున్న పోటీ దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా వారికి ఎటువంటి అవకాశం లేకుండా ఉండడం చాలా శోచనీయమని చెప్పారు. మీ పాఠశాలలో నరేందర్ రెడ్డి సారథ్యంలో అందరు కూడా ముందంజలో ఉంటున్నారని మరియు విద్యార్థులందరికి కావసిన పనరులను సమకుస్తున్నారని చెప్పారు. వారి కృషి, పట్టుదల మరియు విజయపరంపర చాలా అభినందనీయమని చెప్పారు.విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని త్వరగతిన సాధించి చాలా గొప్పగా వ్యవహరించాలని చెప్పారు. ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా ఇచ్చిన పనులను చాలా సృజానాత్మకతో చేసి గుర్తింపు పొందాలని వారు సూచించారు. మన దేశ అర్థిక రంగానికి ఎంతో చేయూనిస్తూ మన దేశ ప్రగతి చక్రాలుగా పిలవబడుతున్న చేనేత రంగానికి మల్లేశం సేవలు చాలా గొప్పనైనవని, స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సాధారణ స్థాయినుండి భారతదేశం దృష్టిని ఆకర్షింపచేసి భారత ప్రభుత్వంచే ప్రతిష్టాత్మాక "పద్మశ్రీ" అవార్డ్ అందుకోవడం చాలా గొప్పనైనదని తెలుపుతూ తల్లితండ్రులు క్రమం తప్పకుండా వారి పిల్లల చేసే పనుల పట్ల దృష్టి పెట్టాలని కోరారు.అదే విధంగా వార్షిక ప్రణాళికలలో భాగంగా నిర్వహింపబడిన పలు పోటీపరీక్షలలో, క్రీడా పోటీలలో అద్భుత ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులందరికి అతిధులు చేతులమీదుగా బహుమతులను ప్రదానం చేయడం జరిగినదని చెప్పారు. విద్యార్థులు ప్రదర్శించిన వెల్కమ్ డ్యాన్స్, ఫోక్ డ్యాన్స్, బుర్ర కథ, తదితర ప్రదర్శనలు చాలా ఆకట్టుకున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రిపొన్నం ప్రభాకర్ కు గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘన సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్‌లోని వి కన్వెన్షన్‌లో గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ని ఘనంగా సన్మానించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని అడ్డుపెట్టి తెలంగాణ బిల్లు ఆమోదం కోసం కృషి చేసిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ గౌడ్ అని ఇలాంటి వ్యక్తికి మంత్రిగా అవకాశం రావడం పట్ల ఒక సాధారణ గీత కుటుంబంలో పుట్టి అత్యున్నత స్థాయికి ఎదగడం పట్ల వారు కొనియాడారు. పొన్నం ప్రభాకర్ విద్యార్థి దశ నుండి అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి ఎదిగిన వ్యక్తి అని ఉమ్మడి రాష్ట్రంలో మార్క్ఫెడ్ చైర్మన్ గా పార్లమెంట్ సభ్యునిగా 42 మంది పార్లమెంట్ సభ్యులకు కన్వీనర్ గా వ్యవహరించి అనేక పదవులను అలంకరించి కరీంనగర్లో పాస్ పోర్ట్ కేంద్రకార్యాలయం, ఎఫ్ ఎం రేడియో స్టేషన్, కేంద్రీయ విద్యాలయం రైల్వే లైన్ పునరుద్ధరణ పనులు తిరుపతికి ప్రత్యేక రైలు, కరీంనగర్లో సిటీ బస్సులు తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి ప్రభాకర్ అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రమంత్రిగా ఆర్టీసీని ముందుకు తీసుకెళ్ళుటకు కృషి చేయాలని ఆర్టీసీ కార్మికుల పక్షాన నిలబడతాడని, బీసీల సంక్షేమ పథకాలు ప్రతి పేద బీసీకి అందెందుకు ప్రభాకర్ కుజ్జేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు గొడిశల రాజేశం గౌడ్, మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, అఖిల భారత గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు, పేరం శివ నాగేశ్వరరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల రామచంద్ర గౌడ్, రాష్ట్ర కార్యదర్శి పోన్నం శ్రీధర్ గౌడ్, అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షుడు గొడిశల రమేశ్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, గౌడ సంఘాల ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ఆదర్శ గ్రూప్స్ చైర్మన్ బూరుగు సత్యనారాయణ గౌడ్, గౌడ సంఘం నాయకులు అభినందనలు తెలిపినారు.

# వాల్మీకి ఆవాసానికి అన్ని విధాల సహాయ సహకారాలు

## - గతంలో కేటాయించిన రు.5 లక్షలతో పాటు మరో 10 లక్షల నిధుల కేటాయింపు. - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

ప్రపంచ దేశాలలో భారత దేశ గుర్తింపు, కీర్తి ప్రతిష్టకు కారణం మనం ఆచరించే సంస్కృతి సాంప్రదాయాలేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. సేవా భారతి ఆధ్వర్యంలో గత 32 సంవత్సరా లుగా జగిత్యాల పట్టణంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాస విద్యాలయాన్ని పట్టదబ ్ద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆదివారం సందర్శిం చారు. ఈ సందర్భంగా విద్యా ర్థులతో ముచ్చటిస్తూ భారతదేశ సంస్కృతి సాంప్రదా యాలు చాలా గొప్పవని, ఏ దేశం వెళ్లినప్ప టికీ మన హిందూ సంస్కృతి సాంప్రదా యాలను మరవకుండా పొగడరా నీ తల్లి భూమి భారతిని అన్న విధంగా ఉండాలని సూచించారు. భారతీయ సంస్కృతి అంటే లౌకిక వాదానికి పుట్టినిల్లు అని తెలిపారు. భారత దేశ కీర్తి ప్రతిష్టలు మనం ఆచరించే సంస్కృతి సాంప్రదాయాల్లోనే ఉన్నాయని తెలిపారు. క్రమశిక్షణతో ఉత్తమ విద్య బోధన అందిస్తూ సంస్కృతి, సాంప్రదా యాలను కాపాడుతూ దేశ భవి ష్యత్తుకు తోడ్పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న వాల్మీకి ఆవాసా నికి గతంలో రు.5 లక్షలు కేటాయించానని, దీనికి తోడు మరో రు.10 లక్షలు ఆవాస నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు జీవన్‌రెడ్డి ప్రకటిం చారు. గతంలో తాను మంత్రిగా పని చేసినప్పుడు సిరిసిల్ల జిల్లాలోని కోరెం గ్రామానికి చెందిన ఒక నిరుపేద, నిరాశ్రయ కుటుంబానికి స్వయం గా ఇల్లు కట్టించిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇది తన ప్రజా జీవితంలో గుర్తుండి పోయే సంఘట నగా నిలిచిపోతుందన్నారు. తాను ఆర్థిక సహాయం చేసి ఇల్లు కట్టించిన ఆ కుటుం బానికి చెందిన వికలాంగ దంపతుల కుమారుడు అరవింద్ వాల్మీకి ఆవాసంలోనే చదువుతున్న విషయాన్ని తెలు సుకొని ఆ విద్యార్థిని ఆశీర్వదిం చారు. నిరుపేద విద్యార్థులకు గతంలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా విద్య కొనసాగేదని, సేవా భారతి లాంటి సంస్థల ద్వారా ఇలా ంటి ఆవాసాలు ఏర్పరిచి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నాయని వీటిని చక్కగా ఉపయోగిం చుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థులు



క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగడమే కాకుండా భవిష్యత్తులో భారతదేశాన్ని అగ్రరాజ్యంగా తీర్చిదిద్దేలా కృషిచేయాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సి పల్ చైర్ పర్సన్ గిరి నాగభూషణం, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్, ఆవాస భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ భీమనాతిని శంకర్, ఆవాస అధ్యక్ష, కార్యదర్శులు జిడిగే పురు షోత్తం, నందెల్లి మదన్ మోహన్ రావు, మల్లారెడ్డి, శ్రీనివాస్, టీవీ సూర్యం, అశోకరావు, సంపూర్ణ చారి, మదుకర్, కైలాసం, డాక్టర్ ధనుంజయ, లక్ష్మీనారా యణ, మల్లేశం, సుబ్రహ్మణ్యం, సిపెల్లి రవీం దర్, నరేందర్ రావు, రాజశేఖర్, సురేష్‌తో పాటు ఆవాస ప్రముఖ్ సుద్దాల మల్లేశం తదితరులు ఉన్నారు.

# రాముడి గుడి కట్టిన మోడీకి ఓటు వేయండి బండి సంజయ్

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని నాచు పల్లి, కొడిమ్యాల, చేప్యాల, నల్లగొండ గ్రామాలలో కరీం నగర్ బిజెపి ఎంపి అభ్యర్థి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ఆదివారం రోజు పాదయాత్ర చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రాముడి గుడి కడతారని ఎప్పుడైనా అనుకున్నారా ? రాముడి ప్రాణ ప్రతిష్ట జరుగుతుందని అనుకున్నారా రాముడి గుడి గురించి మీ తరతరాలు చెప్పు కుంటారు. ఉచిత రేషన్ , వ్యాక్సిన్ ఇచ్చింది ఎవరు అంటే మోదీ అంటారు.ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేశారు. చొప్పదండి నియోజక వర్గంలో ఉపాధి హామీ పనుల కోసం 167 కోట్ల 42 లక్షలు,రోడ్ల మెటీరియల్ కోసం 72 కోటీల్ల 91 లక్షలు,చెట్ల పెంపకం కోసం కేంద్రం ఇచ్చింది. 88 కోట్ల 52 లక్షలు కేంద్రం ఇచ్చింది. 150 రోజుల పాటు మీ కోసం 1600 కిలోమీటర్ తిరిగినా మా బతుకులు ఆగం చేసుకున్నాం.మీరు మాత్రం కాంగ్రెస్ కు ఓటేశారు.మా బతుకులు ఆగం చేసుకున్నాం. మీ



కోసం కోట్లాడినందుకు నాపై 100 కేసులు పెట్టారు.పేదోలు పెదోలు అని కొట్లాడితే మీరు మాత్రం ఓటు కాంగ్రెస్ పార్టీ కి ఓటేశారు. రేషన్, వ్యాక్సిన్ ఎవరు ఇచ్చారు అంటే మోదీ గారు అంటారు. కేసిఆర్ కొడుకు కేటిఆర్ కి పొద్దున లేస్తే 24 గంటలు నన్ను తిట్టుడే. నన్ను ఆడ పోసుకోవడమే కేసిఆర్ కొడుకు కాకపోతే కేటీఆర్ ను కుక్క కూడా దేకదు. 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పటివరకు హామీలు పూర్తి కాలేదు. ఆరు రోజులు అయితే ఎన్నికల కోడ్ వస్తుంది. అది సాకుగా చూపి కాంగ్రెస్ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుంది. మహిళలకు 2500 అకౌంట్లో వేస్తామని అన్నారు వేశారా. ఎన్నికల ముందు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అన్నారు. తర్వాత రేషన్ కార్డు ఉంటేనే ఇస్తాం అన్నారు.ఇప్పుడు మహిళల పేరు మీద గ్యాస్ కనెక్షన్ ఉంటేనే అమలు అంటూ దగా చేస్తున్నారు.కేసిఆర్ పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలే మహిళా దినోత్సవం సందర్భంగా మోదీ గ్యాస్ మీద 100 రూపాయలు తగ్గించారు. 100 రోజుల లోపు 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారు. కోటి మంది అర్హులు ఉన్నారు. వారికి తగ్గట్టుగా బడ్జెట్ రిలీజ్ చేయాలి. ఎన్నికల హామీల అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టాలి.మోదీ ప్రధాని కాకపోతే రేషన్ , రైతు సబ్సిడీలతో రావు. 24 గంటలు కేటీఆర్ కు నన్ను తిట్టడమే పని పార్లమెంట్ లో మాట్లాడతా అని ఫోజులు కొట్టే



స్వయం ప్రకటిత మేధావి బోయిన్ పల్లి వినోద్ కుమార్ పదేళ్లలో నిధుల ఎందుకు తీసుకురాలే. కరీంనగర్ రైల్వే పనుల కోసం 154 కోట్లు కేంద్రం నుంచి తీసుకొస్తే నేను లేనిది చూసి కొబ్బరి కాయ కొట్టారు. తెలంగాణ బిల్లు గురించి పార్లమెంట్ లో చర్చ జరుగుతుంటే మీ అయ్య కేసిఆర్ ఎక్కడ పడుకుండు కేటీఆర్. ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు. ఇక హామీల అమలు ఎలా చేస్తారని నమ్ముతున్నారు మోదీ ప్రధాని కాకుంటే రైతుల పరిస్థితి అధ్వా న్నంగా మారుతుంది. రైతులకు సబ్సిడీల ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎకరానికి 15 వేల వరకు సహాయం చేస్తున్నారు. ఈ సారి మోదీ కి ఓటు వేయకపోతే రైతులకు దాదాపు 30 వేల రూపా యలు వరకు నష్టపోతారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ రావు, మాజీ ఎమ్మెల్యే శోభ, మండల పార్టీ అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగించాలి

**సూర్య, హుజురాబాద్**

మహిళల చదువు ఆవశ్యకతను ప్రపంచానికి చాటిన స్వర్గీయ సావిత్రిబాయి పూలే ఆశయాలను నేటి తరం కొనసాగించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మహిళా లోకానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, హైమావతి, వేముల పుష్పలత, కొలిపాక సారయ్య, జమదగ్ని, ఖాలీక్ హుస్సేన్, రాజేష్, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, బుర్ర కుమార్, డాక్టర్ తడకమళ్ళ శేఖర్, వేల్పుల ప్రభాకర్, తునికి సమ్మయ్య, బత్తుల రాజలింగం, సాదుల రవీందర్, బాబు, గాజుల సంపత్, రియాజ్, సంధ్యల వెంకన్న, దాట్ల ప్రభాకర్, అశోక్, అమరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ కదన బేరి సభ ఏర్పాట్ల పరిశీలన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈనెల 12న కరీంనగర్ లో జరగబోయే మాజీ సీఎం కేసీఆర్ కదన బేరి సభ ఏర్పాట్లను రాష్ట్ర పార్టీ నియమించిన ఇంచార్జ్ లు మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ బాలమల్లుతో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్ కలిసి పరిశీలించినారు.ఈ సందర్భంగా కేసిఆర్ కధన భేరి సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంధులు కలుగకుండా మీడియాకి, ప్రధమ చికిత్స కేంద్రాలను, త్రాగు నీటి కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

**- 21% శాతం ఫిట్ మెంట్ అందించడం సంతోషదాయకం**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు: నందగిరి రవీంద్ర చారి**

**సూర్య - మానకొండూర్**



తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసి ఉద్యోగులకు 21శాతం ఫిట్మెంట్ పెంచిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ మండలాద్యక్షుడు రవీంద్రచారి, ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారయణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆర్టీసి ఉద్యోగులు, కార్మికులు ఎంతగానో ఇబ్బందులు పడ్డారని ఆర్టీసి సంస్థను నిర్వీర్యం చేసే దిశగా వారి పాలన కొనసాగించిందన్నారు. ఆర్టీసి ఉద్యోగుల గోస వర్ణనాతీతమన్నారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాలను ప్రజలకు అందిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని, ఇప్పుడు ఆర్టీసి ఉద్యోగ, కార్మికులకు 21శాతం పిట్మెంట్ పెంచడం చాలా సంతోషమన్నారు. రాబోవు రోజుల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామిడి తిరుపతి, బోళ్ల మురళి ,మీసా సత్యనారాయణ, రామిడి తిరుమల్ రెడ్డి, కొత్తకొండ శంకర్, చలిగంటి సంపత్,రేమిడి శ్రీనివాస్ రెడ్డి, వరహాల చారి, మాశం రామకృష్ణ, బందెల మహేందర్, మడుపు ప్రేమ్ కుమార్, సాయిరి దేవయ్య, చల్లిగంటి ఓదెలు, రామగిరి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..



## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో అన్నారంలో మానవహారం

**సూర్య - మానకొండూర్ :**

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ వాగేశ్వరి డిగ్రీ, పిజి కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఆదివారం మండలంలోని అన్నారం,రంగపేట గ్రామంలో వాలంటీర్లు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ చేపట్టి మానవహారాన్ని నిర్వహించారు. మూఢనమ్మకాలు, చెడు రుగ్మతలను నివారించాలని నినాదాలు చేశారు. కుటుంబంలో తండ్రి మద్యానికి బానిసైతే ఆ కుటుంబం పడే ఆవేదనను వాలంటీర్లు వారి నటన ద్వారా కండ్లకు కట్టినట్టుగా చూపించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, వాగేశ్వరి కళాశాల వైస్ ప్రిన్సిపల్ చెన్నమల్ల చైతన్య మాట్లాడుతూ గత ఆరు రోజులుగా అన్నారం, రంగపేట గ్రామాలలో వాగేశ్వరి కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో హరితహారం, శ్రమదానం కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామ పంచాయతీ కార్యదర్శి దయాకర్ రావు, మాజీ సర్పంచ్ బొట్ల కిషన్, వేగేశ్వరి కళాశాల ప్రిన్సిపల్ సతీష్ గౌడ్, మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపల్ రమణాచారి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి విగ్రహాలకు పాలాభిషేకం

**సూర్య-గోదావరిఖని:**



పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీ గత ఏడాది ప్రాణ ప్రతిష్ట చేసిన బొడ్రాయి విగ్రహాలకు ఆదివారం స్థానిక 25 వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలతరాజు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుమలత తో మాట్లాడుతూ బొడ్రాయిలో ప్రాణప్రతిష్ట చేసిన గ్రామదేవతలు మనలను ఆపదలో ఉన్నప్పుడు, కష్టనష్టాల నుంచి కాపాడుతారని నమ్మకాన్ని కలిగి ఉండాలని అన్నారు. 25వ డివిజన్ ప్రజలు సుభిక్షంగా ఉండాలంటూ గ్రామ దేవతలను కోరుకున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో చంద్రబాబు కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు రంగు రాయమల్లు, అన్నారపు సంపత్ రెడ్డి, జగదీశ్వర్ చారి, బర్ల రవీందర్, మహేందర్ రెడ్డి, బొడ్డు స్వామి తదితరులతో పాటు కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో సావిత్రిబాయికి నివాళి

**సూర్య , హుజురాబాద్**

మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేకి ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూలే ఆహ్వాన సంఘం నాయకులు సంధ్యల వెంకన్న మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధికి ఆమె కృషి ఏనలేనిదని అన్నారు . ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ , పులుగు లతా రెడ్డి, మాడుగుల ఓదెలు, న్యాయవాది శ్యాంసుందర్ కొలీపాక శంకర్ అమరేందర్ సమ్మయ్య ఆనంది సత్తిరెడ్డి భద్రన్న బత్తుల రాజలింగం ఎర్ర రవీందర్ కొమురయ్య అచ్యుతాకర్ సొల్లు బాబు రామ్ సారన్న తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా రాజరాజేశ్వర నాగాలయ రథోత్సవం

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని కొత్తపేట శ్రీ రాజ రాజేశ్వర నాగాలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న మహా శివరాత్రి వేడుకలు ఆది వారంతో ముగిశాయి. ఆలయం నుండి ఉత్సవ మూర్తులను రథం వద్ద విగ్రహాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేద పండితులు చెరుకు రాజేశ్వర్ శర్మ వేదమంత్రాల మధ్య, ఒగ్గు కళాకారుల ఢమరుకనాథలతో, బైండ్లోల వాయిద్యాలు నడుమ, శివ సత్తుల నృత్యాల మధ్య భక్తులు భగవాన్ నామ స్మరణతో, నిమయ నిష్టలతో రథాన్ని తాళ్లతో లాగగా ఆలయం చుట్టూ రథోత్సవ వేడుక కన్నుల పండుగగా జరిగింది. వేలాదిమంది భక్తులు స్వామివారి రథం చుట్టూ



చేరి ఓం నమశ్శివాయ అనే నాదాలతో ఆలయ ప్రాంగణం దద్దరిల్లింది, పరమశివుడు పరవశించగా ఆలయం చుట్టూ తిరిగి గుడి ముందు రథాన్ని నిర్వహించారు.కాగ ఉదయం నుండి అన్నదానం కార్యక్రమం నిర్వహించగా, ఓడ్డెర కాలనీ గ్రామపంచాయతీ నుండి అధిక సంఖ్యలో భక్తులు బద్ది పోచమ్మకు మొక్కలు తీర్చుకున్నారు. పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందో బస్తు నిర్వహించారు. వైద్యశాఖ వారు ముందస్తుగా భక్తుల అవసరాల రీత్యా అందు బాటులో ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రమ్ గౌడ్, చైర్మన్ దానవెని రాములు యాదవ్, మాద జల, బోదాసు రాజారెడ్డి, నర్సారెడ్డి, ఏనుగు నాగిరెడ్డి, ముక్కెర ముత్యం, బొంగొని భూమా గౌడ్, చెరుకు రాజేశ్వర శర్మ, లతో పాటు ఎంపిటిసి మందుల శ్రీనివాస్, మాజీ తాజా సర్పంచ్ బత్తిని రాజేశం, జక్కుల చంద్ర శేఖర్, మండ రమేష్, బెక్కం తిరుపతి, నాయకులు మన్నేగుండ్ల నర్సయ్య, ప్రవీణ్, గంగారెడ్డి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంథని, రామగిరి పోలీస్ స్టేషన్ లను సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్

## - నేరాలు అదుపు చేసేందుకు ప్రత్యేక చర్యలు సిపి ఎం .శ్రీనివాసులు

**సూర్య మంథని**

మంథని, రామగిరి పోలీస్ స్టేషన్ లను ఆదివారం నాడు రామగుండం సిపి శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేశారు. మంథని పోలీస్ స్టేషన్ కు మొదటిసారిగా విచ్చేసిన పోలీస్ కమిషనర్ కు , ఏసీపీ ఎం. రమేష్ , సీఐ వెంకటేశ్వర్లు మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ప్రాజెక్ట్ లు, ముఖ్య మైన ప్రదేశాలు, గ్రామపంచాయతిలు, హమ్లెట్ గ్రామాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్లు, పెట్రోలింగ్



పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని అన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ గా చార్జ్ తీసుకున్న తర్వాత మొదటిసారిగా మంథని, రామగిరి పోలీస్ స్టేషన్ లను విసిట్ చేయడం జరిగిందన్నారు. మంథని, రామగిరి పోలీసులు నేరాలు అదుపు చేసేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా, ఎన్నికల సమయంలో సమస్యలును సృష్టించిన వారి పై పూర్తి నిఘా మరియు వారినీ, బాడిలీ ఆఫెండర్స్ ను, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలో కమ్యూనికేషన్ అనేది చాల ముఖ్యం. పోల్టికల్ వైలెన్స్, దాడులు, లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియో లు వైరల్ చేసే విషయాలు, సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలని, రాబోయే ఎన్నికలలో కూడా ఎన్నికలలో ప్రజలు ఎవరు గొడవలకు తావు లేకుండా స్వచ్ఛందంగా తమ నచ్చిన విధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాలసీలకు వ్యతిరేకంగా పాల్పడే చట్ట వ్యతిరేకమైన చర్యలపై, చేసే వారిపై ప్రత్యేకంగా నిఘా ఉంటుందని చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేసేవారిని ఉపేక్షించేది లేదని పిడి యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటి నుండి ఎలాంటి చట్ట విరుద్ధమైన చర్యలు చేపట్టిన సహించేది లేదని ప్రవర్తన మార్చుకోవాలని తెలిపారు. అక్రమ దందాలు అరికట్టేందుకు స్థానిక పోలీస్, టాస్క్ ఫోర్క్ పని చేస్తున్నాయని, చట్ట వ్యతిరేకమైన చర్యలు చేసే వారిపై కేసులు కూడా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంథని సీఐ వెంకటేశ్వర్లు, మంథని ఎస్ఐ వెంకట కృష్ణ, రామగిరి ఎస్ఐ సందీప్ లు ఉన్నారు.



# రోడ్డు పై ఉన్న గుంతలను పూడ్చిన ఎస్సై సందీప్

## -అభినందించిన మండల ప్రజలు

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల ఎస్సై మండల ప్రజల నుండి ప్రశంశలు అందుకుంటున్నారు.గత కొన్ని రోజుల క్రితం కొడిమ్యాల ఎస్సై గా భాధ్యతలు చేపట్టిన ఎస్సై సందీప్ మండలం లో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా పై కొరడా చుపెడుతు అక్రమ ఇసుక రవాణను అరికడుతున్నారు. ఆదివారం రోజున మధ్యహ్నాం సుమారు రెండు గంటల ప్రాంతములో ఎస్సై అతని సిబ్బంది కలిసి పెట్రోలి%శీ%గ్ చేయుచుండగా దొంగలమర్రి చెక్ పోస్ట్ రోడ్ నుండి వేములవాడ వైపు వెల్లె దారిలో ప్రమాదకరమైన గుంతలను గమనించి వాటి వలన భవిష్యత్తు లో ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రహించి వెంటనే అట్టి గుంతను పుడ్చెందుకై ట్రాక్టర్ లో మట్టి ని త్రెప్పించి అట్టి గుంతలో మట్టిని నింపి అట్టి దారిని బాగు చేయడం జరిగింది. అలాగే కొడిమ్యాల మండల ప్రజలు ఇటువంటి ప్రమాదకరమైన గుంతలు, విరిగిన చెట్లు ఎక్కడ అయినా ఉన్న, వాటిని గమనించి, మనకి సంబంద%శీ% లేదు అని వొదిలేయకుండా కొంచెం చొరువా తీసుకొని పరిష్కరించాలని దీని వలన ఒక పెను ప్రమాదం ని తప్పించిన వారు అవుతారు అని ముఖ్యం గా గ్రామానికి సంబంధించిన యువత వారానికి ఒకసారి శ్రమదానం లాంటి కార్యక్రమాలను నిర్వహించి ఏదయినా ప్రమాద కరమైన సమస్యలు ఉంటే పరిష్కారం చేసుకోవాలని మండల ప్రజలను, యువతను ఎస్సై సందీప్ కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం

## గుండ్లపల్లి తాజా మాజీ సర్పంచ్ బేతేల్లి సమతా రాజేందర్ రెడ్డి

**సూర్య గన్నేరువరం**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని గత పాలకులు అభివృద్ధిని విస్మరించి అవినీతికి పెద్దపీట వేశారని గుండ్లపల్లి తాజా మాజీ సర్పంచ్ బేతేల్లి సమత రాజేందర్ రెడ్డి అన్నారు. గుండ్లపల్లి లో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గుండ్ల పల్లి నుండి పొత్తూరు వరకు 21 కిలోమీటర్ల దూరం డబుల్ రోడ్డు నిర్మాణానికి తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు అనుమతి ఉత్తర్వులు జారీ చేశారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనాాయణ డబుల్ రోడ్డు నిర్మాణం కొరకు అహరి ్లశలు కృషిచేసి అనుమతులు ఇప్పించారని అన్నారు. గన్నేరువరం మండల ప్రజలు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు రుణపడి ఉంటారని అన్నారు. కాంగ్రెస్ ప్రజల అవసరాలకు అనుగుణంగా పరిపాలించే ప్రజా ప్రభుత్వమని కొనియాడారు. గత ప్రభుత్వం హయంలో డబుల్ రోడ్డు నిర్మాణంకు ఎలాంటి అనుమతులు రాకుండానే ఎన్నికలలో ఓట్ల కోసం ప్రజలను మభ్య పెట్టేందుకు శిలాఫల కాలతో బైక్ ర్యాలీలతో సన్మాన సభలతో హంగులు ఆర్భాటాలు చేశారని అయినా ప్రజలు బిఆర్ఎస్ ను బొంద పెట్టారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ప్రజలు నమ్ముతున్నారని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ తెలంగాణలోని అన్ని స్థానాలలో విజయదుందుభి మోగిస్తుందని అన్నారు.డబుల్ రోడ్డు నిర్మాణానికి అనుమతుల పట్ల గన్నేరువరం మండల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. డబుల్ రోడ్డు నిర్మాణానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వ%శీ%గల సత్యనారాయణ రెడ్డి, చాడ తిరుపతిరెడ్డి, చింతల పరుశరాములు, కాల్వ పెద్ద కొము రయ్య, వంగల రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సాగు నీటి సమస్యను పరిష్కరిస్తాం

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య గొల్లపల్లి**

ఎస్సారెస్పీలో నీటి మట్టం తక్కువగా ఉండటం వల్ల రైతులకు సాగునీరు అందించే విషయంలో కొంత సమస్య ఏర్పడడం జరుగుతుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గొల్లపెల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని,మండలానికి చెందిన రూ 1,19,13,804 విలువ గల 119 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగు నీటి సమస్య పై ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడటం జరిగిందని,సాగు నీరు అందించే విషయంలో ఏర్పడుతున్న సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని, గత ప్రభుత్వ హాయంలో రైతుల గురించి ఎవ్వరూ పట్టించుకోలేదని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మహమ్మాయి ఆలయాన్ని దర్శించుకున్న ఆర్టీసీ ఎండీ వి.సి.సజ్జనార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎలగందల్ గ్రామంలోని పురాతన మహమ్మాయి ఆలయంలో అమావాస్య సందర్భంగా ఆర్టీసీ ఎండీ వి.సి.సజ్జనార్ పూజలు చేశారు. వీరినిఎలగందల్ ఎంపి టిసి మంద రమేష్ గౌడ్ శాలువా కప్పి స్వాగతం పలికారు.పురాతన మహామ్మాయి ఆలయ ప్రాశస్త్యాన్ని సజ్జనార్ కి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుండోజు లక్ష్మణ్, వెంకటాచారి, పూజారులు చిలుకూరు తిరుపతయ్య, కొత్తపెల్లి బ్రహ్మచారి, పొన్నం ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతి నగర్ లోని బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయురాలికి ఇవే మా ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి శ్రీనివాస్, సంధ్యా, సప్న ,రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. అనాధ పిల్లల ఆశ్రమంలో పిల్లలకి స్కూల్ పాడ్స్ , పెన్సిల్, స్కేల్స్, పెన్నులు, స్వీట్స్ ,అల్పాహారం పంపిణీ చేశారు. వృద్ధాశ్రమంలో ఫ్యాన్స్ అందజేయడం జరిగింది. దాత సాయి ప్రణీత్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న, శ్రీనివాస్, విక్రమ్, రంజిత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల విస్తృత తనిఖీలు

### - పలు వాహనాలు సీజ్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని సైదా పూర్ ఎక్స్ రోడ్ వద్ద ఆదివారం టౌన్ సిఐ బొల్లం రమేష్ ఆధ్వర్యంలో పోలీ సులు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న పది వాహనాలకు ఫైన్ విధించారు. రిజిస్ట్రేషన్ కాకుండా రోడ్లపై తిరుగుతున్న మూడు మోటర్ సైకిల్, ఒక ఫార్చునర్ కారును పట్టుకొని ఫైన్ చేశారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ వాహనాలను నడిపేవారు తప్పనిసరిగా తమ వెంట వాహన రిజిస్ట్రేషన్ పత్రాలను దగ్గర ఉంచుకోవాలని, ఇన్సూరెన్స్, ఇతర సర్టిఫికెట్లు ఉండాలని అన్నారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు రోడ్లపైకి తీసుకురాకూడదని, ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం జరిగితే వారిని గుర్తించడం కష్టమవుతుందని, ఇంతే కాకుండా ప్రమాదం జరిగిన వ్యక్తికి కూడా ఇన్సూరెన్స్ సౌకర్యం పొందకుండా అవుతుందని అన్నారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. తప్పనిసరిగా వాహనంతో పాటు దానికి సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని ఆయన అన్నారు. ఈ తనిఖీల్లో పలువురు పోలీసులు, జవానులు పాల్గొన్నారు.